www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక :19 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 12 ఆదివారం, ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 19 | Rangareddy | Editor : Yela.Purushotham | 12 Sunday, APRIL 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# గురునానక్ విద్యాసంస్థలలో 25వ రజతోత్సవ వేడుకలు





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థాపించబడిన గురునానక్ విద్యసంస్థలు జీయెన్ఐటిసి, జియెన్ఐటి, మరియు గురునానక్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో శనివారం 25వ రజతోత్సవ (సిల్వర్ జూబిలీ) వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటూ నూతన లోగోను ఆవిష్కరించారు. విద్యా ప్రగతిలో 25 విజయవం తమైన సంవత్సరాలను పూర్తిచేసుకున్న సందర్భంగా, విద్యా సంస్థల చైర్మన్, మార్గదర్శి స్వర్గీయ సర్దార్ తవీందర్ సింగ్ కోహ్లీకి హృదయపూర్వక ఘన నివాళులు అర్పించిన అనంతరం ఆయన అంకిత భావం, దూరదృష్టి, సేవభావం, సంస్థకు బలమైన పునాది వేసి వేల మందికి విద్యను అందిస్తున్నందుకు, ఆయన స్మారకార్థం ప్రతిభావంతులైన విద్యార్థులాకు ప్రతి సంవత్సరం పురస్కారాలను యాజమాన్యం ప్రకటించడం చాల హర్షణీయమని అతిధులు తమ అభిప్రాయాన్ని తెలియచేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సంకేత్ గ్లోబల్ హెడ్ – పీపుల్ ఆపరేషన్స్, డా.దేవ్ వ్రత్ సింగ్ మాజీ ప్రిన్సిపల్ సైంటిస్ట్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్, డా.రవి దసరి ప్రెసిడెంట్, గ్రూప్ హెడ్ – హెచ్ఆర్, జాస్పర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పాల్గొన్నారు. వారు ఉన్నత విద్యలో సంస్థ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, విద్యార్థులు ప్రారంభ దశ నుంచే పరిశోధన వైపు దృష్టి పెట్టాలని ప్రోత్సహించారు. గురునానక్ యూనివర్శిటీ ఛాన్సలర్ మరియు గురునానక్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ సర్దార్ జి.ఎస్. కోహ్లీ విద్యార్థులు, అధ్యాపకుల ప్రతిభను కొనియాడుతూ.. ప్లేస్మెంట్స్‌లో విశేష విజయాన్ని సాధించామని, 234 క్యాంపస్ డ్రైవ్స్ ద్వారా 1,689 ఉద్యోగ అవకాశాలు తమ విద్యార్థులకు లభించాయని అందుకు ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందిస్తూ ప్లేసెమెంట్ డిపార్ట్మెంట్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రముఖ సంస్థలు అయిన మ్యూసిగ్మా, కాగ్నిజెంట్, టీసీఎస్, హెచ్‌సిఎల్ టెక్, ఇన్ఫోసిస్, డెలాయిట్, లూమెన్ టెక్నాలజీస్, ఎల్టిఐ మైండ్‌ట్రీ, క్రోవ్ ఎల్ఎల్‌పీ, రియల్‌పేజ్, సీడీకే గ్లోబల్, సిట్రల్ఎస్, ఎమ్ఏక్యూ సాఫ్ట్‌వేర్, రోంచ్ పాలిమర్స్, అలెంబిక్ ఫార్మా వంటి కంపెనీలు నియామకాల్లో పాల్గొన్నాయని అయన వెల్లడించారు. గురునానక్ యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్ మరియు గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా. హెచ్.ఎస్. సైనీ తన ప్రసంగంలో సాంకేతికత, ఆవిష్కరణ, భవిష్యత్ ప్రణాళికలపై విద్యార్థులు సమయాత్తంగా ఉండాలని, నూతన ఆవిష్కరణలకు అనుగుణంగా తమ మేధా సంపదను వినియోగించాలని అందుకు అనుగుణంగా తమ విద్య సంస్థల నుండి పూర్తి సహకారం ఉంటుందని అందుకు అధ్యాపకులు కూడా వారిని ప్రోత్సహించాలని అయన తన సందేశంలో తెలియచేస్తూ సమాజానికి బాధ్యతాయుతంగా తమ వంతు సేవను అందించాలని ఆశాభావం వ్యక్తం చేసారు. విద్యాసంస్థల వార్షిక నివేదికలను డా. కలైరాసన్ రెక్టర్, జీయన్ యూ), డా. ఎస్. శ్రీనాథ రెడ్డి డైరెక్టర్, జీఎన్ఐటీసీ), డా. బి.వెంకటరమణ రెడ్డి ప్రిన్సిపల్, జీఎన్ఐటీ) తరపున సమర్పిస్తూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో డా.విశాల్ వాలియా రిజిస్ట్రార్, జీఎన్యూ, డా. సంజీవ్ శ్రీవాస్తవ డైరెక్టర్, యూఐఈటీ, జీఎన్యూ), డా. రిషి సయాల్ అసోసియేట్ డైరెక్టర్, డా. ఎస్.వి. రంగనాయకులు డీన్, వినయ్ చోప్రా డైరెక్టర్ – ప్లేస్‌మెంట్స్, డా.హరీష్ కుంద్రా, డైరెక్టర్, యూఐఈఎంటీ, జీఎన్యూ, డాక్టర్ కె.అపర్ణ, డీన్, డా.బాలకృష్ణ డీన్, యూఐఎ, డా.ఎస్.పి.యాదవ్, డీన్ అకడమిక్స్ పాల్గొని ప్రసంగించగా డా.సందీప్ పాటిల్ మరియు డా.మధు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉత్తమ బోధనా, ఉత్తమ సేవలు మరియు పరిశోధనలు చేసిన అధ్యాపకులను సిబ్బందిని యాజమాన్యం పురస్కారాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నంలో ప్రజాస్వామ్యం గెలిచింది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్యవర్గం, ప్రజాప్రతినిధులకు సన్మానం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11 (నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం బలంగా నిలిచిందని, అందుకే అత్యధికంగా సర్పంచ్‌లు, మున్సిపల్ స్థానాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్, కౌన్సిలర్లకు ఘన సన్మాన కార్యక్రమం బొంగ్లూరులోని ప్రమిద గార్డెన్‌లో నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ నూతన ప్రజాప్రతినిధులను సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న స్థానిక నాయకత్వాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇబ్రహీంపట్నం నాయకులు ప్రజల కోసం కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం అన్ని విభాగాల్లో విఫలమైందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వెనుకబడిందని ఆరోపించారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రభుత్వ భూములను కొల్లగొడుతూ ప్రైవేటుపరంగా మార్చే ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. ఈ విధానాలు ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి గురించి ప్రస్తావిస్తూ, యువతలో ఆయనకు ఉన్న పట్టుదల, ప్రజా నిబద్ధత భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి నాయకులు మరింత ముందుకు రావాల్సిన అవసరం ఉందని సూచించారు. అనంతరం, మంచిరెడ్డి కిషన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేటీఆర్ ప్రత్యేకంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, యువనాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి), రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణరెడ్డి, సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ తొలి చైర్మన్ భరత్ కుమార్, నాయకులు కర్నాటి రమేష్ గౌడ్, డాక్టర్ రాజునాయక్, ఈదమ్మల బలరాం, జెర్కోని రాజు, బద్రీనాథ్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతి రావు పూలే



**హైద్రాబాద్ ఏప్రిల్ 11:**సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిబా పూలే గారి జయంతి సందర్భంగా వారికి యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ జేఏసి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అజ్ఞానపు చీకట్లను పారద్రోలిన సంఘసంస్కర్త, బాల్య వివాహాల రద్దు కోసం, వరకట్న నిషేధం కోసం, సతీసహగమనం నిషేధం కోసం , బాలికల విద్యకు, వితంతు పునర్వివాహాలకి , తన జీవితం పోరాటాలకు ఇల్లు అని చాటి చెప్పిన జ్ఞాన ప్రదాత , మూఢనమ్మకాల నిషేధంపై పోరాడిన యోధుడు, స్త్రీజనోద్ధరణ కోసం , అస్పృశ్యత నిర్మూలనకు, సమాజంలో పీడనాల నిషేధానికి, అసమానతల నిర్మూలనకు,మహిళా సాధికారత కోసం బీజం వేసిన యోధుడు, ప్రశ్నించే తత్వం రావాలన్న , మన హక్కుల కోసం పోరాడాలన్నా, సమాజంలో అసమానతలు రూపుమాపాలన్నా ఏకైక ఆయుధం చదువే అని బలంగా చాటిన మహాత్మ జ్యోతిబాపూలే గారి199 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎనుగంటి రాజు నేత బాలకృష్ణ నేత, రాంబాబు నాయుడు, రాము, శ్రీనివాస్ అరవింద్ సురేందర్, ప్రేమ్ నరేష్, రాజేష్ తదితరులు హాజరయ్యారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా



**నగర నిజం న్యూస్ , జవహర్ నగర్, తేదీ: 11 ఏప్రిల్:** సైనిక్పురి ప్రాంతంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రశాంత్ కార్తీ పీపుల్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కార్తీ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కార్తీ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు. స్త్రీ విద్యా హక్కుల కోసం, కుల నిర్మూలన కోసం ఆయన చేసిన పోరాటం దేశానికి మార్గదర్శకమైందన్నారు. బాల్య వివాహాలను అడ్డుకొని, వితంతు వివాహాలను ప్రోత్సహించిన మహనీయుడు అని కొనియాడారు. మూఢ విశ్వాసాలను వ్యతిరేకిస్తూ సమాజంలో సమానత్వం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ గౌడ్, దుర్గా ప్రసాద్, నరేష్ రెడ్డి, మధుగౌడ్, మల్లి రెడ్డి తదితర ఫౌండేషన్ సభ్యులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా ను ప్రారంభించిన మేయర్ నీరజ

**ఖమ్మం: ( నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 11,** ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నందు కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా ను మేయర్ పూనకోల్లు నీరజ ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి రసాయన పదార్థాలు వాడకుండా కార్బైడ్ రహిత మామిడి పండ్ల ను ప్రజలకు అందించడంలో తన వంతు పాత్ర పోషించిన ఉత్తమ రైతు అవార్డు గ్రహీత బాణోత్ లక్ష్మణ్ నాయక్ ను అభినందించారు . గత 14 సంవత్సరాల నుండి తనను ఆదరిస్తున్న ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాలెపు విజయ ,


ఉద్యాన శాఖ అధికారి అనిత శ్రీ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మల్లెల కమలమ్మ కి నివాళ్ళు అర్పించిన భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం: ( నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 11,** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 30 వ వార్డు మదర్ తెరెస్సా కాలనీ కి చెందిన మల్లెల కమలమ్మ గారు అనారోగ్య కారణం గ మృతి చెందిన విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ధ్వారా తెలుసుకొని కమలమ్మ గారి గృహానికి వెళ్లి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారి కుటుంబసభ్యు లకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యం గ ఉండాలని, ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. నిరుపేద కుటుంబం కావటం తో అంత్యక్రియల నిమిత్తం తన సొంత నిధుల నుండి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారితో పాటు భద్రా చారీ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు సమాజానికి ప్రధాన స్తంభాలు





**ఎమ్మెల్యే అరికెలపూడి గాంధీ, జగదీశ్వర్ గౌడ్**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నగర నిజం ప్రతినిధి):** సమాజంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని, వారు కేవలం వ్యాధులను చికిత్స చేయడానికే పరిమితం కాకుండా ప్రాణాలను రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ, కష్టకాలంలో ఆశను నింపే మహత్తర సేవలు అందిస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం మదీనాగూడ డివిజన్ పరిధిలోని మదీనాగూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "డాక్టర్స్ అండ్ డాక్టర్స్ నిర్ధారణ కేంద్రం మరియు వైద్యశాల" ను ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెలపూడి గాంధీ ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ప్రజలకు సమీపంలోనే వైద్య సేవలు

ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ఆధునిక వైద్య సదుపాయాలు ప్రజలకు సమీపంలో అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా మధ్యతరగతి మరియు పేద కుటుంబాలకు సమీపంలోనే నాణ్యమైన చికిత్స లభించడం ద్వారా వారి ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చని చెప్పారు. ఈ వైద్యశాల ప్రారంభంతో మదీనాగూడ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఆరోగ్యంపై అవగాహన అవసరం

ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలని, చిన్న చిన్న లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. సమయానికి పరీక్షలు చేయించుకోవడం ద్వారా పెద్ద వ్యాధులను కూడా నివారించవచ్చని తెలిపారు.

### ఎమ్మెల్యే గాంధీ వ్యాఖ్యలు

ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెలపూడి గాంధీ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత గల అంశమని అన్నారు. ప్రజలకు దగ్గరలోనే నిర్ధారణ కేంద్రాలు ఏర్పడడం వల్ల తక్షణ చికిత్స అందుబాటులోకి వస్తుందని, దీని ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించవచ్చని తెలిపారు.

### వైద్య సేవలు విస్తరణకు కృషి

ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని, గ్రామాలు, పట్టణాల్లో మరిన్ని వైద్య కేంద్రాలు ఏర్పడితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కలిసి పని చేయాలని ఆయన సూచించారు.

### వైద్యుల సేవలు అమూల్యం

వైద్యులు సమాజానికి మార్గదర్శకులువారి సేవలు అపూర్వమని నేతలు కొనియాడారు. రోగుల పట్ల కరుణ, సేవాభావంతో పనిచేసే వైద్యులు నిజమైన సేవకులని పేర్కొన్నారు. సమాజంలో ఆరోగ్యవంతమైన వాతావరణం ఏర్పడేందుకు వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ దిశగా

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుందని, ఆరోగ్య రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు.

### ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు,

వైద్య సేవలు అందించేందుకు నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారుఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్యశాల ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ ప్రజలు కూడా ఈ కేంద్రం ద్వారా మెరుగైన సేవలు పొందగలమని ఆనందం వ్యక్తం చేశారు.

### ప్రజలకు ఉపయోగపడే సేవలు

కొత్తగా ప్రారంభమైన ఈ నిర్ధారణ కేంద్రం ద్వారా రక్త పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు, ఇతర ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. సమయానికి నిర్ధారణ జరిగితే వ్యాధులను నియంత్రించడం సులభమవుతుందని వైద్యులు తెలిపారు.

ముగింపు: ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు, కార్యకర్తలతో పాటు అరికెలపూడి గాంధీ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మిషన్ భగీరథ గేట్ వాల్ సమస్య తీరింది







**మహేశ్వరం ఎప్రిల్ 11, (నగరనిజం) :**నగరనిజం కథనానికి స్పందన లభించింది. మహేశ్వరం పులిమామిడి ప్రధాన రహదారి బంజర్ గడ్డ సమీపంలో ఉన్న మిషన్ భగీరథ గేటు వాల్ లీకేజీ ఏర్పడి మంచినీరు రోడ్డుపై పడుతుండడంతో వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యపై ఇటీవల "నగర నిజం" దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురించడంతో సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లింది. విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న అధికారులు వెంటనే స్పందించి, లీకేజీ ఉన్న గేటు వాల్‌ను తొలగించి కొత్త గేట్ వాల్ బిగించారు. దీంతో రహదారిపై నీరు పడే సమస్య పూర్తిగా పరిష్కారమైంది. సమస్య పరిష్కారమైనందుకు స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన "నగర నిజం" దినపత్రికతో పాటు, తక్షణమే స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పైప్ లైన్ లీకేజ్ ప్రమాదాలకు నిలయంగా



**మహేశ్వరం ఎప్రిల్ 11, (నగరనిజం) :** మిషన్ భగీరథ పైప్ లైన్ గుంత ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో ప్రధాన రహదారి పక్కన మిషన్ భగీరథ పైపులైన్ పగిలిపోవడంతో నీరు లీక్ అవుతోంది. పైపులైన్ మరమ్మత్తుల కోసం అధికారులు గుంత తవ్వి అలాగే వదిలివేయడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి.

ప్రధాన రహదారి పక్కనే ఈ గుంత ఉండడంతో రాత్రి సమయంలో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వెలుతురు తక్కువగా ఉండే చోటు కాబట్టి ఈ గుంత కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంతను తక్షణమే పూడ్చి, రహదారిని సురక్షితంగా మార్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు గ్రామస్తులు, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా చర్యలు తీసుకుంటే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- **ఉన్నత పాఠశాలను సందర్శించిన**

**పులిమామిడి సర్పంచ్ ఎంబడి రమేష్**



**మహేశ్వరం ఎప్రిల్ 11, (నగరనిజం) :**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి విద్యను బోధించాలని పులిమామిడి గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్ సూచించారు. కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన వార్డు మెంబర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేల వంట సిబ్బంది చొరవ చూపాలని ఆయన హెచ్చరించారు. పేద విద్యార్థులు చదువుకుంటేనే వారి కుటుంబాల్లో వెలుగులు నింపగలుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బట్టు ఆంజనేయులు జాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## "ఫీజు రీయింబర్స్మెంట్ పథకం" ఎత్తివేతకు ప్రభుత్వ కుట్ర....

- **ఏబీవీపీ సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చేర్క బాలకృష్ణ**




. పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నతవిద్యను ఉచితంగా అందించాలనే సదుద్దేశంతో తీసుకొచ్చిన "ఫీజు రీయింబర్స్మెంట్" పథకాన్ని ఎత్తివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని,దీనిని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఏబీవీపీ సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చేర్క బాలకృష్ణతెలిపారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్,సికింద్రాబాద్ జిల్లా ఆధ్వర్యంలో అమీర్ పేట్ శాఖ ఆధ్వర్యంలో ఆరోమా కళాశాల లో నిర్వహించిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు గౌరవ హైకోర్టును ఆశ్రఉంచినప్పుడు,ప్రభుత్వం ఈ అంశంపై కౌంటర్ దాఖలు చేయాలని గౌరవ హైకోర్టు పదే పదే కోరినప్పటికీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయని కారణంగానే "విద్యార్థుల దగ్గరనుండే ఫీజులు వసూలు చేసుకోవచ్చని గౌరవ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని,ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం ఈ చర్యకు ఒడిగట్టిందని, ఇది రీయింబర్స్ మెంట్ పథకాన్ని బొంద పెట్టడంలో భాగమే అని అన్నారు. ఈ స్కీమ్ ద్వారా లక్షల మంది పేద వర్గాల పిల్లలు ఇంజనీరింగ్,మెడిసిన్,ఫార్మసీ, లా లాంటి కోర్సులు పూర్తిచేసి దేశ విదేశాల్లో స్థిరపడి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాను ఇస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరం అయ్యే పరిస్థితి దాపురించిందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకంపై ఆధారపడి యేటా 14 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని,కోర్సుల్లో ప్రవేశం పొందేటప్పుడే ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుందన్న హామీ మేరకే విద్యార్థులు అడ్మిషన్ పొందుతారని,హామీ మేరకు ప్రవేశం పొందాక ఫీజు చెల్లించకుండా, 10000 కోట్ల రూపాయల రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థులను నయవంచనకు గురిచేస్తుందన్నారు. విద్య పై ప్రభుత్వం పెట్టే పెట్టుబడి రాష్ట్ర,దేశ అభివృద్ధికి ఉపయోగపడే మానవవనరుల సృష్టి కోసమేనని, ఇది ఏ మాత్రం ఉచిత పథకం కాదని,ఈ విషయాన్ని ప్రభుత్వం,సమాజం అర్థంచేసుకోవాలన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పేద విద్యార్థులకు విద్యాప్రదాయినిగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని దీ=ూ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని,ఈ పథకాన్ని మా కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని,మేము అధికారంలోకి వస్తే బకాయిలు చెల్లించడమే కాకుండా ఇంకా గొప్పగా అమలుచేస్తామని హామీ ఇచ్చారని,తీర అధికారం లోకి వచ్చాక స్వయంగా తానే విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఎత్తివేతకు కుట్రలు చేస్తున్నారన్నారు. నా దగ్గర పంచడానికి భూములు లేవు,కానీ జీవితాన్ని నిలబెట్టే విద్యను మాత్రం అందిస్తానని పదే పదే వల్లే వేసే రేవంత్ రెడ్డి ఎందుకు పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులు,సమాజం అంతా కూడా ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై స్పందించాలని,ాదీవూ ఆధ్వర్యంలో ఈ విద్యావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వంపై చేయబోయే ఉద్యమంలో మాతో పాటు కలిసి రావాలని పిలునిచ్చారు. విద్యార్థులతో గెలుక్కున్న ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలువలేదని,నీ ప్రభుత్వానికి కూడా రోజులు దగ్గర పడ్డాయని,నీ ప్రభుత్వ మెడలు వంచైనా సరే ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని కాపాడుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిద్దెల గౌతమ్ గారు,టౌన్ సంయుక్త కార్యదర్శి రాడ్నీ, దినేష్, చాణిక్య, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



**హైదరాబాద్ , ఏప్రిల్ 11 (నగర నిజం ప్రతినిధి):** సమాజ సంస్కర్త, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ చౌరస్తాలో అంబేద్కర్--బాబు జగ్జీవన్ రామ్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు దొరేటి సుధాకర్ మాట్లాడుతూ, మహాత్మా పూలే సమాజంలో అణచివేతకు గురైన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. మహిళల విద్యా విస్తరణకు ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని పూలే చూపించిన మార్గం నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, పూలే ఆలోచనలు సమానత్వ సమాజ నిర్మాణానికి బలమైన పునాది వేశాయని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక న్యాయం సాధించాలని పిలుపునిచ్చారు. యువత పూలే ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఈ వేడుకల్లో కమిటీ ఉపాధ్యక్షులు పోచారం రాములు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవీందర్, ముఖ్య సలహాదారులు యం. ఉదయ్, డైరెక్టర్ పోచారం యాదగిరి, బీజేపీ మండల అధ్యక్షులు మహేష్, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు జంగం సిద్ధిరాములు, నుర్థంపల్లి నర్సింలుతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని పూలేకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం మొత్తం భక్తి, గౌరవభావాలతో సాగి, పూలే ఆశయాలను మరింతగా ప్రజల్లో విస్తరించేందుకు నాయకులు కృతనిశ్చయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు.

నగరనిజం
12 ఆదివారం, ఏప్రిల్ 2026


## జ్యోతిరావు పూలే భారత్ కు నేటికీ దారి చూపే ధృవతార!

### ఐహెచ్ఆర్ఏ ఏపీ సివిల్ రైట్ చెర్మెన్ కరణం తిరుపతి నాయుడు



**అమరావతి ఏప్రిల్ 11:** నేడు మనందరికీ చాలా ప్రత్యేకమైన రోజు. భారతదేశపు అగ్రశ్రేణి సంఘ సంస్కర్తల్లో ఒకరైన మహాత్మా జ్యోతిరావు పూలే తరతరాలకూ మార్గదర్శిగా నిలిచిన క్రాంతిపథగామి జయంతి నేడు అని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ (ఐ హెచ్ ఆర్ ఏ )ఏపీ సివిల్ రైట్ చెర్మెన్ కరణం తిరుపతి నాయుడు అన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే119 జయంతి పురస్కరించుకో ఆయన విగ్రహానికి పూ ల మాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఆనంత తిరుపతి నాయుడు మాట్లాడుతూ ఆయన ద్విశతాబ్ది జయంత్యుత్సవాల ప్రారంభం నేపథ్యంలో, ఈ ఏడాది మరింత విశిష్టతను సంతరించుకోబుతున్నాడన్నారు మహాత్మాపూలే గొప్ప సంఘసంస్కర్త. అంతేకాదు... ఆనైతిక స్థైర్యం, నిరంతర సత్యాన్వేషణ, సామాజిక శ్రేయస్సు పట్ల అచంచలమైన అంకితభావం కలబోసిన ఉదాత్త జీవితం ఆయనది. ఎన్నో సంస్థలను నెలకొల్పి, ఎన్నో ఉద్యమాలకు సారథ్యం వహించి చిరస్మరణీయులయ్యారు పూలే. ఆయన రేకెత్తించిన సరికొత్త ఆశలు, దేశజనుల్లో నింపిన ఆత్మవిశ్వాసం, మన నాగరికతా పరిణామ క్రమంలో ఆయన చేసిన అసమానమైన సేవలూ... నేటికీ లక్షలాది మందికి స్ఫూర్తినిఅందిస్తున్నాయన్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆహ్వానం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11 ( నగరనిజం ) :** యాచారం మండలం కురుమిద్ద గ్రామంలోని యంబి కర్మెల్ ప్రార్థన మందిరంలో గత 3 సంవత్సరాల నుండి యువతీ,యువకులకు స్పోకెన్ ఇంగ్లీష్, ఉచిత కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 14న మంగళవారం చర్చిలో నిర్వహించే సర్టిఫికెట్ ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆహ్వానం తెలిపారు. ఈ మేరకు శనివారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ గోపాలి జోసెఫ్, ఇబ్రహీంపట్నం ఐసీ పీసీ చైర్మన్, స్థానిక సంఘం చర్చి పాస్టర్ రెవరెండ్ కె.దినాకర్, తదితరులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని తొర్రూరు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. దీనికి ఎమ్మెల్యే మల్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు చర్చి పాస్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కె.రవీందర్, సంఘం సభ్యులు పి.గణేష్, పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో YELLOW అలర్ట్..జారీ..



హైద్రాబాద్ ఏప్రిల్ 11 ఎండలు పెరుగుతున్న దృష్ట్యా వాతావరణ శాఖ మేడ్చల్ జిల్లాలోఎల్లో అలర్ట్ జారీ చేసింది. కీసర బండ్లగూడ ప్రాంతంలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదయింది. దుండిగల్ 39.8, కీసర 39.7, మేడ్చల్ ఇండస్ట్రియల్ ఏరియా 39.5, మేడిపల్లి 39.4, దూలపల్లి 39.1 డిగ్రీలు నమోదయ్యాయి. గాజులరామారం, కూకట్పల్లి, బాలానగర్, ఉప్పల్, పీర్జాదిగూడ ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అత్యధికంగా పానీయాలు సేవించాలని సూచించింది.

# ప్రభుత్వ పాఠశాలలతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు






**రాయికల్ ఏప్రిల్ 11(నగర నిజం)** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా బడిబాట కార్యక్రమంలో భాగంగా నేడు గ్రామా అల్లిపూర్ ప్రధానోపాధ్యాయులు కిరణ్ గారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఖురా అయోధ్య,ఖురాఉప్పుమాడుగు, అల్లిపూర్ గడికోట పాఠశాలలను, అల్లిపూర్ గ్రామ మహిళా సంఘ సభ్యులను కలిసి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు మహిళా సంఘం ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన బోధన అందుతుందని వివరించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ బోధన సాగుతోందని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పిల్లలం దరినీ బడికి పంపే బాధ్యతను తల్లులు తీసుకోవాలని, గ్రామాల్లో 100% నమోదు సాధించాలని మహిళా సంఘం సభ్యులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, మహిళా సంఘం నాయకులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## సంతానం, సంపాదన కాదు సమాజమే ముఖ్యమని సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే

- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
- మహిళల విద్య కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే, ఆయన ఆదర్శాలను అందరూ పాటించాలి
- కలెక్టర్ ప్రావీణ్య



**సంగా రెడ్డి ఏప్రిల్ 11 :**మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు సంగారెడ్డి లో ఘనంగా జరిగాయి. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన ఉన్న జ్యోతి రావు పూలే విగ్రహానికి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంగారెడ్డి కొత్త బస్టాండ్ సమీపంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంతానం, సంపాదన ముఖ్యం కాదు సమాజమే తనకు ముఖ్యమని మహనీయుడు జ్యోతి రావు పూలే ఈ సమాజం లోని సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నరంటే అందుకు మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన కృషే కారణమని, మహిళ ల విద్య కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని ఆయన ఆశయాలను మనం అందరం ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహిళా విద్య కోసం మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన కృషి ని ఈ సమాజం మరువదన్నారు. వింతతు పునర్వివాహాలు ప్రోత్సహించి ఆనాటి సాంఘిక దురాచారాల కు వ్యతిరేకంగా పోరాడాడన్నారు. స్వయంగా తన భార్యకు విద్యను అభ్యసించడం తో పాటు మహిళ ల కోసం ప్రత్యేక విద్యాలయం ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లె అంజమ్మ సత్యనారాయణ, డిఆర్వో పాండు తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును బొంగులూర్ ప్రమీద గార్డెన్ లో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మంచాల మండల అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా

ఇబ్రహీంపట్నం / నగరనిజం

## కంటతడి పెట్టినంత మాత్రాన చేసిన అవినీతి మచ్చ చెరిగిపోతుందా మాజీ మేయర్

- బిజెపి నాయకుల కౌంటర్



**నాదర్గుల్ డివిజన్ ఏప్రిల్ 11 (నగర నిజం)** మహేశ్వరం నియోజకవర్గం శంషాబాద్ జోన్ బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయంలో గత కొన్ని రోజుల క్రితం 10మంది ప్రభుత్వ అధికారులు 120 కోట్ల రూపాయల అవినీతి చేసిన కారణంగా జిహెచ్ఎంసి కమిషనర్ సస్పెండ్ చేయడంతో తెలంగాణ రాష్ట్రమంతటా చర్చనీ యా శీశమైందని బడంగ్పేట్ క్లస్టర్1 బిజెపి అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి పత్రిక సమావేశంలో తెలిపారు.బడంగ్పేట్ మున్సిపల్ కార్యాలయంలో గత ఐదు సంవత్సరాల క్రితం ప్రభుత్వ పాలకవర్గమే ఉన్నదని వారి కనసనలోనే అధికారులను అడ్డం పెట్టుకొని కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.బడంగ్పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నాపై ఆరోపణలు చేయడం సబబు కాదని పూర్తిగా తెలుసుకొని మాట్లాడాలని ఆయన అన్నారు. ఒకే జెండాపై పోరాటం చేస్తున్నానని మీలాగా పదవుల కోసం పార్టీలు మారి జెండాలు మోసే వ్యక్తిని కాదని నిబద్ధత కలిగిన బిజెపి కార్యకర్తను అని ఆయన తెలిపారు. బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలకు బిఎంసి నిధులు ఎలా ఖర్చుపెడుతున్నారని అడగడానికి ఆ పాఠశాలకు వెళ్లాను తిరిగి వస్తుంటే అక్కడ చదువుకునే ఆడపిల్లల నా దగ్గరికి వచ్చి అన్న మాకు మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతున్న విషయం వారు నాతో చెప్పడంతో నేను కంటతడి పెట్టాల్సి వచ్చింది. ఆ పిల్లల పరిస్థితిని ఓ టీవీ యాంకర్ బహిర్గతం చేసిన వీడియో నా దగ్గర ఉన్నది. బడంగ్పేట్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను, పార్కులను కబ్జా చేసి కోట్ల రూపాయలు దండుకొని ప్రెస్ మీట్ లో కన్నీళ్లు పెడితే ప్రజలు ఎవరు నమ్మరని మీరు అవినీతి చేసిన సొమ్మును ప్రజలకు ఖర్చు పెట్టే వరకు మా పార్టీ తరఫున పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బిజెపి యువమోర్చా కార్యవర్గ నాయకులు రామిడి సూరకర్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, నిమ్మల శ్రీకాంత్ గౌడ్, చిత్రం శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, అంజిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మారుతి నగర్ ,శ్రీ మారుతి నగర్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం బడంగ్ పేట్ సర్కిల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన కాలనీ వాసులు




**బడంగ్పేట్ డివిజన్ ఏప్రిల్ 11 నగర నిజం)** మహేశ్వరం నియోజకవర్గం శంషాబాద్ జోన్బడంగ్ పేట్ సర్కిల్ అధికారుల నిర్లక్ష్యం తో శ్రీ మారుతి నగర్,మారుతి నగర్ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డ్రైనేజీ పొంగిపొర్లుతున్న పట్టించుకునే నాధుడే లేదు అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బడంగ్ పేట్ సర్కిల్ వద్ద ప్లా కార్డులు పట్టుకొని కాలనీ అధ్యక్షులు ఎగిరిశెట్టి సైదులు,లింగం యాదవ్ ఆధ్వర్యం లో కాలనీ వాసులు నిరసన వ్యక్తం చేశారు.అధికారులకు ఎన్నిసార్లు తమ సమస్యను విన్నపించిన పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించే వరకు జిహెచ్ఎంసి కి పన్నులు కట్టమని కాలనీ వాసులు తెలిపారు.ఇదే అంశం పై నూతన గా వచ్చిన కమిషనర్ సమ్మయ్య కాలనీ వాసులు కలవగా సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటానని కాలనీ హామీలు ఇచ్చారు.కాలనీ అధ్యక్షులు ఆధ్వర్యం లో కాలనీ వాసులతో కలిసి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రములో శ్రీ మారుతి నగర్ జనరల్ సెక్రెటరీ ఎస్ పవన్ కుమార్,ఉపాధ్యక్షులు కే సంతోష్,మారుతి నగర్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## లక్నోలోని ఇందిరా గాంధీ ప్రతిష్ఠాన్‌లో కాంగ్రెస్ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు..

- మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే 200 వ జయంతి సందర్భంగా లక్నోలో ఇందిరా గాంధీ ప్రతిష్ఠాన్‌లోపూలే చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**లక్నో ఏప్రిల్ 11:** తెలంగాణలో కుల గణన నిర్వహించినందుకు , బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి , అభివృద్ధికి ప్రజా పాలన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు గాను మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని సత్కరించిన ఎఐసిసి ఓబీసీ సెల్ నేతలు..తెలంగాణలో వెనుకబడిన తరగతులు బడుగు బలహీన వర్గాలకు ప్రజాపాలన ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు..సమావేశంలో తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం సామాజిక న్యాయానికి చేసిన కుల గణనపై చర్చించారు..రాజకీయ విద్య ఉద్యోగాలు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి శాసనసభ లో తీర్మానం చేశామని పేర్కొన్నారు..కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.. చర్చించారు. కాంగ్రెస్ పార్టీ తన ఓబీసీ సెల్‌ను ఉత్తరప్రదేశ్‌లో బలోపేతం, సామాజిక న్యాయంపై ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ వాటాలో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఈ సదస్సును జరిగింది..తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు చత్తీస్ ఘడ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, ఉత్తరప్రదేశ్ పిసిసి చీఫ్ అజయ్ రాయ్, వంటి సీనియర్ నేతలు పాల్గొన్నారు..

నగరనిజం

# మహాత్మా పూలే ఆశయాలే సమాజ మార్పుకు దారి

- **వలిగొండలో ఘనంగా జయంతి వేడుకలు**


**వలిగొండ ఏప్రిల్ 11( నగర నిజం ):** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలో సామాజిక చైతన్యం వెల్లివిరిసింది. సామాజిక మార్పు కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని బీసీ, సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, "అణగారిన వర్గాల్లో పుట్టిన పూలే చిన్నతనంలోనే కుల వివక్షతను ఎదుర్కొని, సమాజంలో సమానత్వం కోసం నిరంతరం పోరాడారు. స్త్రీల విద్య, సమాన హక్కుల కోసం ఆయన చేసిన కృషి అపారమైంది" అని కొనియాడారు. ముఖ్యంగా ఆయన తన భార్య సావిత్రిబాయి పూలే ను దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలబెట్టి, 1848లో తొలి బాలికల పాఠశాలను స్థాపించడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. అలాగే సత్యశోధక సమాజ్‌ను స్థాపించి మత మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేయడం ద్వారా సమాజంలో కొత్త దిశను చూపారని తెలిపారు. నేటి పరిస్థితుల్లో పూలే ఆశయాలు మరింత అవసరమని, "మతోన్మాదం, కుల వివక్షత, మహిళలపై హింస వంటి



సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు ఆయన చూపిన మార్గంలోనే నడవాలి" అని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ, "పూలే ఆలోచనలు నేటి యువతలో నాటాలి. అప్పుడు మాత్రమే నిజమైన సామాజిక మార్పు సాధ్యమవుతుంది" అన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాట్లాడుతూ, "ప్రతి గ్రామంలో పూలే ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని పేర్కొన్నారు. సీపీఐ నాయకుడు సలిగంజి వీరస్వామి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి కూడా సమాజంలో సమానత్వం కోసం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, గ్రామాల సర్పంచులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## జంగయ్య గౌడ్ కూతురిని ప్రతి ఒక్కరూ ఆదుకోవాలి

- **తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొంతం వెంకట్ రెడ్డి**
- **జంగయ్య గౌడ్ కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సాయం**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11 ( నగరనిజం ) :** నక్క జంగయ్య గౌడ్ కూతురిని ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని తుర్కయాంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొంతం వెంకట్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన నక్క జంగయ్య గౌడ్ కూతురు అనూష కాలేయం సమస్యతో బాధపడుతోంది. వైద్యానికి దాదాపు రూ.80 లక్షలు ఖర్చు అవుతుంది. దీంతో మధ్యతరగతి కుటుంబమైన జంగయ్య గౌడ్ ఆర్థికంగా పెనుభారంగా మారింది. దీంతో తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొంతం వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కొంతం వెంకట్ రెడ్డి స్పందించి ఆ చిన్నారికి రూ.15 వేల రూపాయల ఆర్థిక సాయం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కొంతం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... చిన్నారి అనూష త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. కడు పేదరికంలో పుట్టిన కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్నారు. చిన్నారి అనూషను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ జంగయ్యకు మానవతావాదులు ఆదుకోవాలని కోరారు. చిన్నారి అనూషకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. తమకు అందించిన ఈ సాయం ఆ కుటుంబానికి బాసటగా నిలుస్తుందన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కొంతం యాదిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అభంగపట్నం గ్రామ పంచాయతీలో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి

- **బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన పులే**
- **పూలే ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు కృషి చేయాలి:సర్పంచ్ సిర్ర వంశీ**



**ఏప్రిల్ 11,(నగర నిజం ప్రతినిధి)**మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం అభంగపట్నం గ్రామ పంచాయతీ దగ్గర మహాత్మ జోతి బాపూలే జయంతిని శనివారం రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ సిర్ర వంశీ మాట్లాడుతూ పూలె బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. అదేవిధంగా దేశంలోని మొట్టమొదటి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి, మహిళలఅభివృద్ధికి తోడ్పాటున అందించారు. కావున మహాత్మ జ్యోతి బాపూలే ఆశయాలను రాబోయే తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ అల్వాల జ్యోతి వెంకట్ రెడ్డికి సత్కారం



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11 ( నగరనిజం ) : ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని బొంగుళూర్ ప్రమీద గార్డెన్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ అల్వాల జ్యోతి వెంకట్ రెడ్డిని కేటీఆర్ శాలువాతో సత్కరించి, ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో కౌన్సిలర్ అల్వాల జ్యోతి కేటీఆర్ చేతుల మీదుగా ఆశీర్వాదం తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో నిస్వార్థంగా మరింత బాధ్యతతో పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. సత్కరించిన వారిలో మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, తదితరులున్నారు.

## జ్యోతిబాపూలే గొప్ప సంఘ సంస్కర్త

- **రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్**
- **రాజేంద్రనగర్ వద్ద ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు**
- **మహాత్మా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన కాంగ్రెస్ నేతలు జెల్లపల్లి నరేందర్, ఎన్ ధనుంజయ్**






**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (నగరనిజం ప్రతినిధి):**సమాజ హితమే ధ్యేయంగా పెట్టుకొని పనిచేసిన మహాత్మ జ్యోతిబాపూలే గొప్ప సంఘ సంస్కర్త అని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ పేర్కొన్నారు. సమాజంలో అసమాన తలను రూపుమాపి సమ సమాజ నిర్మాణం కోసం జ్యోతిబాపూలే చేసిన కృషి చారిత్రాత్మకమని నరేందర్ చెప్పారు. శనివారం నాడు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ వద్ద జ్యోతిబాపూలే విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, మైలార్ దేవుపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ్ తదితర నేతలు మహాత్మ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర కాంగ్రెస్ నేత నరేందర్.... మహాత్మ జ్యోతిబాపూలే చూపిన బాటలో యువత నడుచుకోవాలని పిలుపునిచ్చారు. అసమానతలను రూపుమాపి సమ సమాజ నిర్మాణం కోసం జ్యోతిబాపూలే చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ఆత్మ జ్యోతిబాపూలే ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని నరేందర్ పేర్కొన్నారు. పూలే ఆశయాల సాధన కోసం యువత కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆయన గుర్తు చేశారు.


## మణికొండలో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి



**ఏప్రిల్ 11,(నగర నిజం ప్రతినిధి)**మహబూబ్ నగర్ జిల్లా మణికొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోరి రాజేశ్వరి సతీష్, ఉప సర్పంచ్ గణేమోని ఆంజనేయులు, వార్డు సభ్యులు ఇదే శ్రీనివాసులు, నర్సింలు, నాయకులు గొడుగు మురళి, గంజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా కొనసాగుతున్న పదో తరగతి మూల్యాంకనం





**నాగర్ కర్నూల్ జిల్లా ఏప్రిల్ 11 ( నగరనిజ ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** ఇప్పటి వరకు 99675 జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి, డీఈఓ రమేష్ కుమార్, పదోతరగతి పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనం సజావుగా జరుగుతోందని, అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రక్రియ కొనసాగుతోందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈనెల 1వ తేదీ నుండి కొనసాగుతున్న పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని తనిఖీ ఆయన చేశారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించి జరుగుతున్న మూల్యాంకన ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. మూల్యాంకనంలో పాల్గొన్న ఎగ్జామినర్ల పనితీరును పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మూల్యాంకన ప్రక్రియ కోడింగ్, డీ కోడింగ్ సజావుగా నిర్వహించాలని సూచించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా మూల్యాంకన ప్రక్రియ సజావుగా నిర్వహించేలా పలు సూచనలిచ్చారు. మౌలిక వసతులు, భద్రతా చర్యలు, రికార్డుల నిర్వహణ, మార్కుల నమోదు ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు. నేటి వరకు 99675 పదో తరగతి జవాబు పత్రాలను మూల్యాంకనం పూర్తి చేయడం జరిగిందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, గణితం సబ్జెక్టుల జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ పూర్తి అయ్యిందని, బయోసైన్స్ సబ్జెక్టుకి సంబంధించిన జవాబు పత్రాల డీకోడింగ్ ప్రక్రియ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. నేటి వరకు 1,36,291 జవాబు పత్రాలు జిల్లాకు వచ్చాయని ఈనెల 13వ తేదీన జరగనున్న సోషల్ పరీక్ష అనంతరం జిల్లాకు కేటాయించిన జవాబు పత్రాలు రానున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. మూల్యాంకన కేంద్రంలో కురుమయ్య, రాజశేఖర్ రావు, లతదేవి, సత్యనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ల శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలు, స్ఫూర్తి రాబోయే తరాలకు అందించాలి





- **ఎంపీ ఈటల రాజేందర్**

**మేడ్చల్ ఏప్రిల్ 11:**మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ లో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని ఆయా విగ్రహానికి పులా మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న అంతరాలు, వివక్ష, దోపిడీ, దౌర్జన్యాలకు వెతిరేకంగా...పేద ప్రజానీకాన్ని ఐక్యం చేసి ఉద్యమం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే. ఈ దేశం గర్వించే ముద్దుబిడ్డ, ఈ దేశానికే రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ గారికి గురువుగా, మార్గదర్శకంగా నిలిచిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే. పూలే సతీమణి సావిత్రిబా పూలే మహిళలకు విద్య ఉండకూడదని నిషేదించిన నాడు...దేశంలో మహిళలకు చదువు ఉంటేనే సమాజం బాగుపడుతుంది అని నమ్మి... ఆనాటి ఉన్మాదానికి వ్యతిరేకంగా, సనాతన పద్ధతులకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆడపిల్లలకు చదువు చెప్పిన మొట్టమొదటి గురువు సావిత్రిబాయి పూలే. ఆనాడు మహిళలకు చదువు నేర్పించారు కాబట్టే ఇవాళ కల్పన చావ్లా, ఇందిరా గాంధీ, IAS, IPS, ఇలా అన్ని రంగాలలో మగవాళ్లకు పోటీపడే శక్తీ, సత్తా వచ్చిందన్నారు. నరేంద్ర మోడీ లోకల్ బాడీస్ లోనే రిజర్వేషన్ లు కాకుండా చట్టసభలలో కూడా మహిళలకు 33% రిజర్వేషన్ ను చేసారు...అలాంటి చట్టం రావటానికి కారణం సావిత్రిబా పూలే . అసెంబ్లీ, పార్లమెంట్లో కూడా ఈ దేశహితం కోసం జరిగే చట్ట నిర్మాణంలో కూడా మహిళలు ఉండాలని నరేంద్ర మోడీ సంకల్పం గొప్ప సంకల్పంగా భావిస్తున్నానన్నారు. జవహర్ నగర్ లో రాజు , వారి పాలకమండలి పూలే గారి 199వ జయంతి సందర్భంగా పూలే విగ్రహాన్ని ఆవిష్కరించుకొని..ఆ మహినీయుని యొక్క ఆశయాలు, స్ఫూర్తి రాబోయే తరాలకు అందించాల్సిన అవసరం ఉంది. త్యాగాలకు మారుపేరు, సమాజంలో జరుగుతున్న అక్రమాలపై పోరాడిన వాడు, దేశ శ్రేయస్సు కోసం సమాజం కోసం పాటుపడిన మహనీయుడు కాబట్టి అయన విగ్రహాన్ని చూసినప్పుడల్ల బాలాజీ నగర్ ప్రజానీకానికి అయన ఆశయాలు, పోరాటపటిమ, సమాజానికి చేసిన సేవ గుర్తుకు రావాలిని అందులో కొంతనైనా మనం అలమార్చుకొని ముందుకు పోవాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షులు జోగారావు, వంశరాజ్ మల్లేష్, కమల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాణిక్ రెడ్డి, వేణుగోపాల్, మహిపాల్ రెడ్డి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE